విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 21 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2



## కౌంటింగ్ అవకతవకలు యాదృచ్ఛికమా?



- ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణల
- ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకోవడం కూడా సహజమే

డెస్క్ మన వార్త : ఎన్నికల సంఘం ఫలితాల విడుదల చేయడంలో జరిగిన జాప్యానికి విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఆ విషయం అలా ఉండగా! వెల్లడైన ఓట్ల ఫలితాలలో అనుసరించిన పద్ధతులు ముఖ్యంగా మొత్తం లెక్కించిన ఓట్లు, పోలైన ఓట్ల మధ్య తేడాలు ఉండటంతో ఫలితాలు అధికార, ప్రతి పక్ష సభ్యుల గెలుపు, ఓటములను ప్రభావితం చేశాయి. ఈ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణల చాలా బలంగా సోషల్ మీడియాలో గుప్పుమన్నాయి. కౌంటింగ్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో గణాంకాలను ఉటంకిస్తూ న్యూస్ వెబ్‌సైట్‌లో ఇండిపెండెంట్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ 'ది వైర్' లో తాజాగా ప్రచురితమైన ఓ ఆర్టికల్ ఇప్పుడు సంచలనంగా మారింది. చాలా నియోజక వర్గాలలో ఇవిఎంలలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆ ఆర్టికల్ ఆధార సహితంగా పేర్కొంది. భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలలో ఒకటి. ఇక్కడ జరిగే ఎన్నికలను యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. అధికారంలో ఏ పార్టీ ఉండాలి? ఏ పార్టీ ప్రతిపక్షంలో ఉండాలో ఎన్నికల ద్వారానే ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. అయితే ఈ ఎన్నికలను వంద శాతం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించే గురుతర బాధ్యత భారత ఎన్నికల సంఘం (సిఇసి) పై ఉంది. ఇంత పెద్ద దేశానికి ప్రశాంతంగా, విమర్శలకు అతీతంగా ఎన్నికలు నిర్వాహించడం మామూలు విషయం కాదు. 1950 నుండి మొన్న జరిగిన (2024) ఎన్నికల వరకు అక్కడక్కడ చిన్నపాటి చెదురుమదురు సంఘటనలు మినహా మొత్తానికి మన ఎన్నికల సంఘం అతి సమర్ధవంతంగా ఎ్నకలు నిర్వహించింది.అయితే ఎన్నికల ముందు అధికార, ప్రతిపక్షాలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ పరస్పరం ఆరోపణలు చేసుకోవటం మామూలే. ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకోవడం కూడా సహజమే. ఈ సారి మొత్తం 7 దఫాలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార పక్ష నాయకుడు మోడీజీ కొంత శ్రుతిమించి ఒక మతాన్ని టార్గెట్ చేసి, పలు ఎన్నికల సభలలో హేట్ స్పీచ్‌లు ఇచ్చారు అన్నవిపక్షాల ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు జాతీయ, అంతర్జాతీయ మీడియా విశ్వవ్యాప్తం చేశాయి.

## కీచక ఎస్సై ఉద్యోగం ఊస్టింగ్



కాళేశ్వరం **మన వార్త** : మహిళా పోలీస్ కానిస్టేబుల్‌పై లైంగిక దాడులకు పాల్పడినందు గాను కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌ను సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐజీపీ ఏవీ రంగనాథ్ ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ పై స్టేషన్ ఎస్సై భవాని సేన్ తుపాకీ చూపించి లైంగిక దాడికి పాల్పడినట్లు సదరు మహిళా హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై భూపాలపల్లి ఎస్పీ చేపట్టిన విచారణలో మహిళా హెడ్ కానిస్టేబుల్ పై సదరు ఎస్సై లైంగిక దాడికి పాల్పడినట్లుగా నిజనిర్ధారణ అయింది. దీనితో పాటు ఎస్సై భవాని సేన్ గత 2022 జులై మాసంలో లైంగిక వేధింపులకు పాల్పడంతో ఇతనిపై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా నమోదైంది. సదరు ఎస్సై తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్లపై కూడా లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఎస్సై మహిళా సిబ్బందిపెవేధింపులకు పాల్పడడం అనేది పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉంది. ఎస్సై పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తునట్లుగా మల్టీ జోన్ ఐజీపీ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రీల్స్ పిచ్చి.. యువకుడు మృతి



వరంగల్ **మన వార్త** : ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పిచ్చి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. సరదాగా ఉరి వేసుకుని వీడియో చేయబోయే నిజంగానే ఉచ్చు బిగుసుకోవడంతో యువకుడు మృతిచెందాడు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈ విషాదం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కందకట్ల అజయ్ (23) స్థానికంగా ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. అతనికి మొబైల్‌లో రీల్స్ చేయడం అంటే పిచ్చి. ఈ క్రమంలోనే మంగళవారం హోటల్‌లో పని పూర్తి చేసుకున్న తర్వాత తన చిన్నక్క ఇంటికి వెళ్లాడు. రాత్రి అందరూ పడుకున్న తర్వాత ఉరివేసుకున్నట్లుగా రీల్ చేయాలని అనుకున్నాడు. ఇంట్లోని ఫ్రిజ్‌పై సెల్‌ఫోన్‌ను సెట్ చేసుకుని.. దూలానికి ఉరితాడు వేశాడు. అనంతరం వీడియో చిత్రీకరిస్తున్న సమయంలో ఉచ్చు బిగుసుకుని నిజంగా ఉరిపడింది. ఉరి బిగుసుకోవడంతో ఊపిరాడక అజయ్ మరణించాడు. బుధవారం ఉదయం నిద్రలేచిన కుటుంబ సభ్యులు అజయ్ ఉరివేసుకుని కనబడటం చూసి షాకయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అజయ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాగా, తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని అజయ్ తల్లి దేవమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్ధతి మార్చుకో రేవంత్ రెడ్డి ..మందకృష్ణ మాదిగ ఫైర్...



హైదరాబాద్ **మన వార్త** : సీఎం రేవంత్‌రెడ్డి పై మందకృష్ణ మాదిగ మరోసారి సీరియస్ అయ్యారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఉండదని.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు. గురువారం మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మెజారిటీ ఎంపీ స్థానాలు ఎందుకు గెలవలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మాదిగలకు చేసిన మోసానికి కచ్చితంగా రేవంత్ రెడ్డి రుణం తీర్చుకుంటామని అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ ఉండదు.. రేవంత్ ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు.


## నిందితులను కఠినంగా శిక్షిస్తాం



- బాధిత మహిళలకు అండగా ఉంటాము

హైదరాబాద్ **మన వార్త** : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లిలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ దాడిపై ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. బాధిత మహిళలకు అండగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి కేసు పురోగతిని తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లిలో దారుణం జరిగింది. ఓ చెంచు మహిళపై ఇద్దరు విచణారహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఈశ్వరమ్మ, ఆమె భర్త ఈదన్న వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ కౌలుకు తీసుకున్నాడు. ఆ పొలంలోనే వారిద్దరు కూలీ పని చేయిస్తున్నారు. ఇటీవల భార్యాభర్తలు గొడవపడటంతో ఈశ్వరమ్మ తన తల్లిగారి ఊరు చుక్కాయపల్లికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్.. తల్లిగారి ఇంటి నుంచి ఈశ్వరమ్మను మొలచింతపల్లి గ్రామానికి తీసుకొచ్చి తన ఇంట్లో బంధించాడు. తన భార్య శివమ్మ, బాధితురాలి బంధువు లక్ష్మమ్మ భర్త లింగస్వామితో కలిసి వెంకటేశ్ ఆమెపై దాడి చేశాడు. పది రోజుల కిందట ఈ దాడి జరగగా శరీరంపై కాల్చిన గాయా లున్నాయి. అప్పటి నుంచి ఆమెను ఇంట్లోనే ఉంచి గ్రామంలోని ఓ ఆర్ఎంపీతో వైద్యం అందించారు. అయితే విషయం తెలుసుకున్న ఈదన్న.. గ్రామస్థులతో కలిసి ఈదమ్మను పంపించమని కోరగా వెంకటేశ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెళ్లి బాధితురాలిని ఇంటికి తీసుకొని రాగా దాష్టీకం బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న నేషనల్ ఆదివాసి లిబర్టీ కౌన్సిల్ సంస్థ సభ్యులు బుధవారం ఆమె ఇంటికి వెళ్లగా జరిగిన విషయం వారికి చెప్పింది. దీంతో వారు ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ ఆదేశాలతో ఎస్ఐ రిషికేశ్, జిల్లా సఖి కేంద్రం నుంచి సరిత, అనిత గ్రామానికి వెళ్లి విచారించారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం కొల్లాపూర్ దవాఖానకు

## బడిబాట మొక్కుబడి కాకూడదు



- మొక్కుబడిగా కొనసాగుతున్న కరపత్రాలపంపిణీ
- సర్కార్ బడుల పనితీరుపై సమాజంలో వాస్తవాల ప్రచారం
- రేపటి భవిష్యత్ సమాజాన్ని బాగు పరిచే ఊరి బడి

2లో

డెస్క్ మన వార్త : ప్రభుత్వ బడుల్లో బడిబాట మొదలైంది. అయితే, బడిలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయనే బ్యానర్లతో ఉపాధ్యాయుల ఫొటోలు, కరపత్రాల పంపిణీ ఎప్పటి లాగే మొక్కుబడిగా కొనసాగుతున్నది. బడిబాటలో రోజు వారీ షెడ్యూల్ పేర్కొన్న ఆర్భాటాలకు బదులుగా సర్కార్ బడుల పనితీరుపై సమాజంలో వాస్తవాలను ప్రచారం చేయాలి. గత దశాబ్ద కాలంగా బడిబాట కార్యక్రమం సంబంధించి ఉత్తర్వులలో కార్యక్రమాలు ఎలా వున్నాయో.. ఏమున్నాయో ఈ విద్యా సంవత్సరం కూడా ఏమాత్రం మార్పు లేకుండానే రాష్ట్ర స్థాయి అధికారులు తేదీలు, సంవత్సరాలు మార్చి ఈ యేడు ఉత్తర్వులుగా జారీ చేశారు. ప్రైవేటు బడులు, వివిధ కులాల పేరిట ఏర్పాటైన గురుకులాల్లో చేరిన పిల్లలు పోగా మిగిలే పేద కుటుంబాల పిల్లల కోసమే మనం బడి బాట అన్నట్టుగా మారుతున్నది. రాష్ట్రంలో మూతబడిన ఆరు వేల ప్రభుత్వ పాఠశాలలు తెరిపిస్తామని, విద్యార్థుల సంఖ్యను పెంచుతామని, అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు జూన్ 10 లోపు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. సర్కార్ బడికి సమాజానికి గల సంబంధాన్ని వేరుచేసి, ఆ బడి తీరుపై సమాజంలో విషపు భావజాలాన్ని నింపటానికి.. తద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఈ బడుల నిర్వహణ పై చిన్నచూపు కలిగేలా చేయటంలో గతంలోని ప్రభుత్వాలు సఫలమయ్యాయి. ఊరుబడిని సమాజం తమదిగా స్వీకరించే పరిస్థితి లేకుండా చేయగలిగాయి. ఈ నేపథ్యంలో జరిపే బడిబాటలు మొక్కుబడిగా, పత్రికలలో ఫొటోలుగా రిపోర్టులు, రికార్డులు చూపెట్టే ఆచరణకు పరిమితమవ్వకూడదు. వేలాది బడులు మూత వేస్తూ, బడుల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమిని దాచి, నిర్వహించే బడిబాట కార్యక్రమం చేస్తే ఏం ఉపయోగం?అందుకే బడి సమాజానిది, బడి తనచుట్టూర ఉన్న సమాజంలో పిల్లల చదువు జ్ఞానం,ఉపాధి అవకాశాలనే కాదు. వారి జీవితాల్లో, వారి కుటుంబాలలో వెలుగులు నింపేదనే సోయి కలిగించవలసిన అవసరం వుంది.

## ట్రాక్టర్ పైనుంచి పడి గ్రామ పంచాయితీ కార్మికుడు మృతి..



**వేములవాడ, జూన్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో జిపి కార్మికుడు గసికంటి పోచయ్య (65) గ్రామంలో చెత్త సేకరణలో భాగంగా ట్రాక్టర్ పై వెళ్తుండగా మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొనడంతో ట్రాక్టర్ పై నుండి జారీ పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడుకోరారు మృతుడు నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి సిబ్బందితోపాటు గ్రామస్తులు కోరారు.

## కేంద్ర సహాయ మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ



**వేములవాడ, జూన్ 21, 2024: (మన వార్త ప్రతినిధి )**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బుధవారం దర్శించుకునేందుకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ పూల మొక్కలు అందజేసి, స్వాగతం పలికారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ బోనాల మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**వేములవాడ, జూన్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని 14 వార్డు న్యూ అర్బన్ కాలనీ లో గోత్రాల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ బోనాల మహెూత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, తుమ్ మధు, నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, పుల్కం రాజు, అన్నారం శ్రీనివాస్, అంబాటి చందు, అబ్రహం,తదితరులు ఉన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**గంభీరావుపేట ,జూన్ 20 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పిల్లలందరికీ మాత్రలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా లింగన్నపేట ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆల్బండొజల్ మాత్రం ఎటువంటి హానీ చేయదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బండొజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిస్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చు అని సూచించారు.ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకి మాత్ర వేసేలా అటు అధికారులు ఇటు తల్లిదండ్రుల చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించాలని సూచించారు.హొ పిల్లలు ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటివల్ల నులిపురుగులు తయారవుతాయని అన్నారు. మాత్రలు పిల్లలకు వేయడం వల్ల రక్తహీనతతో బాధపడే అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తో పాటు డాక్టర్ అరుణ డాక్టర్ అఖిల్ సిహెచ్ రమేష్ కేజీబీవీ ప్రిన్సిపాల్ టీచర్లు మరియు ఏఎన్ఎంలు రోజా రమణి, రాజేశ్వరి, రాణి, ఆశా వర్కర్లు దేవలక్ష్మి, లత తో పాటు వైద్య సిబ్బంది భాస్కర్ పవిత్ర సాయి తదితరులు పాల్గొన్నారు

## నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..




**వేములవాడ, జూన్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర,బాలికల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర,బాలికల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ విప్ స్వయానా పంపిణీ చేశారు.విద్యార్థులతో కాసేపు మాట్లాడారు ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని అన్నారు.శరీకకంగా బలంగా ఉన్నప్పుడే మనం చదువులో రాణించగలుగుతామన్నారు.నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రుల తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులలో నాణ్యమైన విద్యను విద్యాను అందిస్తున్నాం అన్నారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలన్నారు.పాఠశాల విద్యార్థులుకు విద్యార్థి వయసు మళ్ళీ రాదని ,తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండి పుస్తకాల్లో పురుగుల వలె కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుమన్ మోహన్,ఆర్డీఓ రాజేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ అవినాష్,పట్టణ సిఐ వీర ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,ఆయా పాఠశాల ప్రిన్సిపాల్ లు,కౌన్సిలర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి ఆర్ సి ఎస్ ద్వారా పేమెంట్లు త్వరగా ఇప్పించండి



–కేంద్ర మంత్రికి సహారా ఏజంట్ల వినతి.

**సిరిసిల్ల ,జూన్ 21 ( మన వార్త ప్రతినిధి కోత్వాల్ సాయి ప్రశాంత్ )**
సి ఆర్ సి ఎస్ పోర్టల్ ద్వారా త్వరగా పేమెంట్ చేయాలని సహారా ఏజంట్లు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల పర్యటనలో భాగంగా మార్కండేయ దేవాలయములో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహారా ఇండియా పరివార్ ఫీల్డ్ వర్కర్లు వినతి పత్రం అందజేశారు.సెబి–సహారా వివాదం కారణంగా సహారా ఖాతాదారులకు పేమెంట్లు నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రోద్బలంతో గౌరవ సుప్రీం కోర్టు సెబి–సహారా రిఫండ్ అకౌంట్ నుండి 5000కోట్లు విడుదల చేసింది. 2023 జూలై నెలలో గౌరవ అమిత్ షా సి ఆర్ సి ఎస్ (సెంట్రల్ రిజిస్ట్రార్ కో–ఆపరేటివ్ సొసైటీ) ద్వారా రిఫండ్ పోర్టల్ ను ఆవిష్కరించారు. కాని 10 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు కనీసం 500 కోట్లు కూడా ఖాతాదారులకు చెల్లింపు చేయలేదు. 24 వేల కోట్లు చెల్లింపు చేయాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో నని సహారా ఖాతాదారులు భయపడుతున్నారు.పేమెంట్లు ఆలస్యం కావడంతో ఖాతాదారులు ఏజంట్ల ఇండ్లలోకి వచ్చి గొడవలు చేస్తున్నారని,సహారా ఏజంట్లు అంటే ఏదో తప్పు చేసిన వారి లాగా చూస్తున్నారని,సహారా సంస్థను నమ్ముకుని గత 40 సంవత్సరముల నుండి ఆధారపడి బ్రతుకు తున్నాం. ఇప్పుడు మా పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వాపోయరు. సహారా ఖాతాదారులకు త్వరగా పేమెంట్ అయ్యే విధంగా చేసి సహారా ఏజంట్లని, సహారా సంస్థను కాపాడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ,ఇల్లు పేట, కోనరావుపేట, ఇల్లంతకుంట, జిల్లెల్ల,నిజామాబాద్, కామారెడ్డి బ్రాంచి మేనేజర్లతో పాటు పలువురు ఏజంట్లు పాల్గొన్నారు.

## రాత్రి 12 తర్వాత తెరిస్తే కఠిన చర్యలు



**–డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**జహీరాబాద్, జూన్ 20( మన వార్త ప్రతినిధి):**
జహీరాబాద్ రాత్రి 12 గంటల తర్వాత ధాబాలు, హెూటళ్ళు తెరిస్తే కఠిన చర్యలు తీసుకోబడునని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సాయంత్రం జహీరాబాద్ పట్టణ, సబ్ డివిజన్ లో గల చిరాగ్ పల్లి, జహీరాబాద్ రూరల్, కోహీర్, హద్నూర్, రాయికోడ్, ఝరాసంగం, పోలీస్ స్టేషన్ల పరిదిలో గల బార్ అండ్ రెస్టారెంట్ హెూటల్స్, ధాబా హెూటల్స్ యాజమానులతో డిఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఇక పై రాత్రి 12 గంటలకు బార్ మరియు రెస్టారెంటె, ధాబా హెూటల్ లు తప్పని సరిగా మూసివేయాలని ఆదేశించారు. హెూటల్, బార్ ల పరిదిలో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించుటకు అనుమతి ఇవ్వరాదని, ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్య తీసుకోనబడునని అన్నారు. ఈ సమవేశంలో బార్ అండ్ రెస్టోరెంట్, దాబా హెూటల్ యజమానులు, పోలీసు ఆధికారులు పాల్గోన్నారు.

## ప్రపంచ సికెల్ సెల్ డే పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్..




**వేములవాడ, జూన్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రపంచ సికెల్ సెల్ డే సందర్భంగా వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ సికెల్ సెల్ డే పోస్టర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా అకాడమీ ఆఫ్ పెడియాట్రిక్స్ ఆర్ ఎ పి బృందంతో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.. డాక్టర్లు మాట్లాడుతూ సికెల్ సెల్ అనేది ఒక జన్యు సంబంధిత వ్యాధి అని ఇది పుట్టిన పిల్లలకు ఎక్కువ వస్తుందన్నారు దానికి చికిత్స లేదని దానిని ముందుగానే పసిగట్టి ఎక్కువ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇది మేనారిక వివాహాలు ద్వారా వస్తుందని వాటిని అపి ఈ వ్యాధి రాకుండా అరికట్టడంతో పాటు వచ్చిన వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందన్నారు. పిల్లల వైద్యులు ఒక సంస్థగా ఏర్పడి సమాజంలో ఇలాంటి జబ్బులు రాకుండా అవగాహన కల్పించడంతోపాటు వచ్చినవారికి వ్యాధి లక్షణాలను తగ్గించడంతోపాటు వారి జీవితకాలన్నీ పెంపొందించేందుకు అవగాహన సదస్సుల నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సికెల్ సెల్ వ్యాధి పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ల బృందానికి అభినందనలు తెలిపారు.. డాక్టర్లు చెప్పినది పాటిస్తూ సికిల్ సేల్ వ్యాధి రాకుండా ప్రజలుజాగ్రత్తగా తీసుకోవాలన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి రాకుండా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్రజల్లో ఒక మార్పు వచ్చి వ్యాధి బారిన పడకుండా ఉంటారన్నారు..రాబోవు రోజుల్లో ప్రజలందరూ చక్కటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ,జీవన శైలిలో మార్పు తెస్తూ ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అకాడమీ ఆఫ్ పెడియాట్రిక్స్ అధ్యక్షులు మురళీధర్ రావు,మాజీ అధ్యక్షులు ప్రసాద్ రావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబ,మధు తదితరులు పాల్గొన్నారు.


## అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి



**–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చందుర్తి మండల్, జూన్ 20 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు పిల్లలు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చందుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం స్కూల్ లోని తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. వంటగది లో మెనూ పరిశీలించి, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను చూసి, వంట చేస్తున్న వారితో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఎస్ఓ కల్పన ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ పరిశీలించి, దానిని శుభ్రం చేయించాలని, విద్యార్థినుల కోసం ఆట స్థలం సిద్ధం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. **నూతన భవనం త్వరగా పూర్తి చేయాలి ...** చందుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అనంతరం పీహెచ్ సీ లోని మందుల గది, రక్త పరీక్షల గది, ఇన్వార్డ్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు, యాంటి వీనం, రెబీస్ నివారణ అందుబాటులో ఉన్నాయా? అని మెడికల్ ఆఫీసర్ సంపత్ ను అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. దవాఖానకు రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆల్బండొజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిస్థాయిలో నివారించే అవకాశం



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పిల్లలందరికీ మాత్రలు వేయడం జరిగిందిఈ సందర్భంగా లింగన్నపేట ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆల్బండొజల్ మాత్రం ఎటువంటి హానీ చేయదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బండొజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిస్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చు అని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించాలని సూచించారు.హొ పిల్లలు ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటివల్ల నులిపురుగులు తయారవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తో పాటు డాక్టర్ అరుణ డాక్టర్ అఖిల్ సిహెచ్ రమేష్ కేజీబీవీ ప్రిన్సిపాల్ టీచర్లు మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు భాస్కర్ పవిత్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఎంలో సీటు సాధించిన బ్లైండ్ విద్యార్థిని



**జహీరాబాద్ ,జూన్ 20(మన వార్త ప్రతినిధి):**

రైతు కుటుంబంలో జన్మించి, అంధత్వాన్ని జయించి జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐఎం(ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజమెంట్) పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చి సీటు సాధించింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గడీ మహల్లా కు చెందిన కోత్తకాపు గోపాల్ రెడ్డి, విజయలక్ష్మి దంపతుల రెండవ సంతానమైన శివాని బ్లైండ్ గా ఉన్నప్పటికి కష్టపడి చదువును కోనసాగించింది. హైదరాబాద్ బేగంపేట్ లోని దేవనార్ పబ్లిక్ స్కూలో పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాదించింది. జహీరాబాద్ లో ఓ ప్రైవేట్ కళాశాలలో కామార్స్ తో ఇంటర్ పూర్తి చేసింది. చెనై లోని సత్యభామ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో చేరి బిబిఎ కోర్స్ పూర్తి చేసి, క్యాట్ ఎగ్జామ్ కోసం ఆన్ లైన్లో కోచింగ్ తీసుకోని 2023 లో నిర్వహించిన ఐఐఎం కోర్స్ కోసం పరీక్ష రాసి సీటు సాధించింది. ఐఐఎం కోర్స్ పూర్తి చేసి ఉన్నత పదవిని అధిష్టించి కన్నవారికి, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని శివాని స్పష్టం చేసింది.

# ఇంటి ఆవరణలో పెంచుతున్న గంజాయి మొక్కల పట్టివేత



**మంచిర్యాల్ జూన్ 20 ( మన వార్త ప్రతినిధి )**

మందమర్రి పట్టణంలోని కేకే5 ఫిల్టర్ బెడ్ ఏరియాకు చెందిన కస్తూరి లింగయ్య తండ్రి పేరు: రాజం, వయసు :50 సంవత్సరాలు, కులం :నేతకాని, వృత్తి : కూలి అనునతను తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు పక్క సమాచారం తో మేరకు తనిఖీలు చేయగా, 13 గంజాయి మొక్కలు కనబడ్డాయి, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీన పరుచుకుని నేరస్థుని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ జూన్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రమాణ స్వీకారం ఆహ్వాన పత్రిక ను గురువారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కమిటీ ప్రమాన స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి, అలాగే ఆర్యవైశ్య నాయకులు వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మరుమాముల ఓంకారం, అత్తెల్లి లక్ష్మయ్య కు అందజేయడం జరిగిందని, తెలిపారు ఆర్యవైశ్యులకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అండగా ఉంటుందని అన్నారు

# వేపల గడ్డ గ్రామంలో స్మ శాన వాటిక రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలి



**-సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 20 (మనవార్త ప్రతినిధి పాలుగున)**

సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో స్మశాన వాటిక రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలని స్మశాన వాటిక దారిని ఆక్రమించిన వారిపై కఠినచర్యలు భూములు విపరీతమైన రేట్లు పెరగడంతో భూ కబ్జాలు భూదందాలు జరుగుతున్నాయని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాలి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం గ్రామస్తులతో కలిసి అక్రమానికి గురైన రహదారిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వీర్ల రమేష్ చిన్నబోయిన గంగయ్య శీను భాస్కర్ కొండే కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ



**వేములవాడ జూన్ 20( మన వార్తా ప్రతినిధి )**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటే యశ్వంత్ జయంతి సందర్భంగా వారి మిత్రబృందం అందించిన సహకారంతో గురువారం రోజున సాయంత్రం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు దాదాపు 80 మంది ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధు మహేష్ తో పాటు పాత సంతోష్, పొలాస రాజేందర్, నక్క వేణు గౌండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఖాళీ కడుపుతో పాలు తాగితే లాభామా..?



ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. ఎందుకంటే ఇందులో మన మొత్తం ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం, ప్రొటీన్లు, విటమిన్లు,మినరల్స్ వంటి పోషకాలు ఉంటాయి. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలు తాగడం వల్ల గ్యాస్, త్రేనుపు వంటి సమస్యలు నయమవుతాయంటున్నారు. అంతే కాకుండా, పాలలో ఉండే కొవ్వు పొట్టలోని పొరల్లో వ్యాపించి చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. పాలలో ఉండే ప్రొటీన్ , దాని శక్తి మెదడును బూస్ట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అందువల్ల, పరగడుపునే పాలు తాగడం వల్ల త్వరగా ఆకలి వేయదు. దీంతో జీర్ణవ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఇది మెదడుకు పదును పెడుతుంది. ఎముకలను బలపరుస్తుంది. అయితే, కొంతమందికి పాల ఉత్పత్తుల వల్ల అలెర్జీ కలిగిస్తుంది. అలాంటి వారికి ఖాళీ కడుపుతో పాలు తాగితే కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. కొంతమందికి ఉదయాన్నే పాలు తాగడం వల్ల శరీరంలో యాసిడ్ ఉత్పత్తి పెరగడం, త్రేనుపులు, గ్యాస్ట్రిక్ సర్క్యులేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాగే, కొన్ని రకాల మందులు వాడే వారు ఖాళీ కడుపుతో పాలు తాగడం మంచిది కాదు. ఎందుకంటే పాలలో కాల్షియం ఉంటుంది, ఇది మందులు పనికిరాకుండా చేస్తుంది. అలాగే పాలలో ఉండే ఐరన్ పూర్తిగా లభించదు. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల బరువు పెరుగుతారు. రోజంతా చురుగ్గా ఉండాలంటే శరీరానికి తగిన శక్తి అవసరం. మీ శరీరానికి తగినంత శక్తి లభించకపోతే, మీరు అలసిపోయినట్లు, బలహీనంగా అనిపించవచ్చు. ప్రతిరోజూ ఉదయం ఒక గ్లాసు వేడి పాలను తీసుకోవడం వల్ల శరీరానికి శక్తిని అందిస్తుంది. శరీరానికి శక్తిని, బలాన్ని ఇచ్చే చాలా గుణాలు పాలలో ఉన్నాయి. దానిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

# అక్రమ నిర్మాణాలను కూల్చివెయ్యాలి



**సైదాపూర్ జూన్ 20 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో పూరుకుంట నాలాను పునరుద్ధరించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజున సైదాపూర్ మండల తహసిల్దార్ దూలం మంజులకి ధర్మసమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుద్దెనపల్లి గ్రామంలో ఉన్న పూరుకుంట మత్తడి నుంచి నాలా ద్వారా వెళ్లవలసిన వరద నీరు అక్రమ కట్టడాల వల్ల మలుపు తీసుకుని దళిత నిరుపేద రైతులైన బోరగల్ల వెంకటయ్య, కొమ్ముల కొమురయ్య ల పట్టా భూమిలోని (సర్వే నంబర్ 383,384)కి చేరి వారికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. మండల గ్రామ రెవెన్యూ రికార్డులో ఉన్న నక్ష ప్రకారం నాలాను పునరుద్ధరించి వరద నీరుని చెరులోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకొని నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని తెలిపారు. దుద్దెనపల్లి గ్రామంలోని నాలా వద్ద ఉన్న అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బోయిని సదన్ మహరాజ్,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల నరేష్, సైదాపూర్ మండలం నాయకులు తిప్పార్థురమేష్,మొలుగూరి భూపతి, మేకల ఎల్లన్న,బొరగాల్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.-

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రలు :



**ఇల్లందకుంట: జూన్ 20: ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )**

ఇల్లందుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 18 గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేట్ పాఠశాలలో,అన్ని అంగనివాడి స్కూల్ లో నులిపురుగుల నివారణకై 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి ఆల్బండాజోలు మాత్రలను జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మాత్రలను వేయడం జరిగింది, అని డాక్టర్ వి తులసిదాస్ వైద్యాధికారి తెలిపారు . ఈ సందర్భంగా తులసిదాస్ మాట్లాడుతూ పీహెచ్ సి పరిధిలో 1886 మంది పిల్లలకి మాత్రలను వేయడం జరిగింది. మిగిలిపోయిన మిగతా పిల్లలకి ఈ నెల 27 వ తారీఖున అన్ని గ్రామాలలో మరియు పాఠశాలలో ఆల్బండాజోలు మాత్రలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. నేషనల్ డెవర్మింగ్ ప్రోగ్రాం పైన పాఠశాలల పిల్లలతో ర్యాలీ లు నిర్వ హించడం జరిగింది. నులిపురుగుల వల్ల పిల్లలలో ఏకగ్రత లోపించడం, రక్తహీనత, బుడిమాంద్యం, పోషకాహర లోపం వంటి లక్షణాలు ఏర్పడ తాయి. కావున పిల్లలందరికి 1 నుండి 2సంవత్సరాల పిల్లలుకి సగం మాత్ర మరియు 3నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి 400 ఎంజీ ఆల్బండాజోలు మాత్రలు తప్పకుండ వేయించాలి అని తెలిపినారు. ఇందులో భాగంగా ఇల్లందకుంట జెడ్ పి హెచ్ స్కూల్ లో డాక్టర్ తులసిదాస్ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, సిహెచ్ వి. శ్యామల, హెల్తూ ఎడ్యుకేటర్ ఎ. మోహనరెడ్డి. సాంబయ్య ఏడమాస్టర్, సునీత ఏ ఎన్ ఎం మరియు స్వప్న, రేణుక ఆశా వర్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట



**-చెన్నూరు ఎమ్మెల్యే వివేక వెంకటస్వామి**

**మంచిర్యాల్, జూన్ 20 ( మన వార్త ప్రతినిధి)**

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజలకు అండగా నిలవడం జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని ఆరోపించారు. దీని మూలంగా ప్రతినెల 14 వేల కోట్ల అప్పులు వడ్డీ చెల్లించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉందని అయినప్పటికీ ఎన్నికల ముందు తాము ఇచ్చినటువంటి హామీలు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి నిధులు కేటాయించి ముందుకు వెళుతున్నాడని తెలిపారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని ఏమాత్రం వాము చేయకుండా సంక్షేమ రంగానికి ఎనలేని కృషి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలతో రాష్ట్రం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రగతి తో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక అబద్ధంగా పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు . ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం ప్రజల కు ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం కల్యాణ లక్ష్మి కింద మంజూరైనటువంటి 58 లక్షల 6వేల 728 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఎంపీడీవో రాజేశ్వర్ తాసిల్దార్ రవీందర్ ఎంపీపీ మంగ జడ్పిటిసి వేల్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# నూలిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ..




**జమ్మికుంట, జూన్ 20( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నూలిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేశారు. 48 ప్రభుత్వ పాఠశాలలు ,60 అంగన్వాడీ కేంద్రాలు ,16 ప్రైవేట్ పాఠశాలలు, 1ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ,4 ప్రైవేటు జూనియర్ కళాశాలలో, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రలు పంపిణీ చేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ తక్కలపెల్లి రాజేశ్వరరావు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు .ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. అలాగే పెద్దంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు. కాకతీయ ఈ టెక్నో స్కూల్ లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు. మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 27న మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చందన, బిందు, సంధ్యారాణి,మహోన్నత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ స్వప్నా కోటి,మొలుగు ప్రణీత,కల్వల దీప్తి కిషన్ రెడ్డి, దిడ్డి రాము,గాజుల భాస్కర్, శ్రీపతి నరేష్, బాలికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ స్వరూప , సదానందం మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# షాకింగ్ విషయాన్ని బయటపెట్టిన కియారా..!




**మన వార్త** త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్థాయిలో విజయాన్ని అందుకున్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేస్తున్న లేటెస్ట్ సినిమా గేమ్ చేంజర్. భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమా శంకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. ఇకపోతే ఇందులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్గా కనిపించబోతోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని ఎప్పుడు విడుదల చేస్తారు అన్నదానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే తాజాగా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ తన పదేళ్ల కెరియర్ను పూర్తి చేసుకుంది. దీంతో ఆమె ఈ విషయంపై చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి. అయితే ఈమె ఇప్పటివరకు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దశాబ్దం పూర్తయింది. 2014లో ఆమె ఫగ్లి అనే ఒక సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇందులో భాగంగానే ఆమె తన కెరీర్ గురించి మాట్లాడుతూ.. కుటుంబంతో కలసి చూసే సినిమాల్లో భాగం కావడమే నా లక్ష్యం అని చెప్పిన కియారా ఎదగాలనే లక్ష్యంతో 21 ఏళ్ల వయసులోనే కెరీర్‌ను ప్రారంభించాను అని గుర్తు చేసుకుంది. కెరీర్ ప్రారంభంలో ఏం చేస్తున్నానో కూడా తెలియదు, ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు, అసలు ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో కూడా అవగాహన లేదు.

# ఆ మూవీలో అనవసరంగా నటించా..!



సింగర్ గా కెరియర్ మొదలు పెట్టి ఆ తర్వాత నటిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో మమతా మోహన్ దాస్ ఒకరు. కొన్ని సంవత్సరాల క్రితం తెలుగులో అనేక సినిమాలలో నటించి ఈ బ్యూటీ మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఈమె నటించిన సినిమాలలో బాక్స్ ఆఫీస్ దగ్గర బ్లాక్ బాస్టర్ విజయం అందుకున్న మూవీ యమదొంగ. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా భారీ అంచనాల నడుమ విడుదల అయ్యి అద్భుతమైన విజయం అందుకుంది. ఈ సినిమాలో ఈ బ్యూటీ రెండవ హీరోయిన్ గా నటించింది. ఇందులో ఈమె తన నటనతో, అందాలతో ప్రేక్షకులను కట్టి పడేసింది. ఈ సినిమా తర్వాత ఈమె అనేక తెలుగు సినిమాలలో అవకాశాలను దక్కించుకుంది. వరుస సినిమా అవకాశాలు దక్కుతున్న సమయంలోనే ఈమెకు క్యాన్సర్ రావడంతో కొంత కాలం పాటు ఈ నటి సినిమాలకు దూరంగా ఉంది. మళ్లీ ఈ బ్యూటీ వరుస పెట్టి సినిమాలలో నటిస్తోంది. అందులో భాగంగా తాజాగా ఈ నటి విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో రూపొందిన మహారాజా సినిమాలో ఓ కీలకమైన పాత్రలో నటించింది. ఈ మూవీ జూన్ 14 వ తేదీన విడుదల అయ్యి అద్భుతమైన బ్లాక్ బాస్టర్ టాక్ ను తెచ్చుకుని ప్రస్తుతం సూపర్ సాలిడ్ కలెక్షన్లను వసూలు చేస్తుంది. ఇకపోతే తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో భాగంగా ఓ సినిమా అనవసరంగా చేశాను. ఆ సినిమా చేయకపోయి ఉంటే చాలా బాగుండేది అని చెప్పుకొచ్చింది.

# గేల్ రికార్డు బద్దలు కొట్టేసాడుగా?




**మన వార్త** టి20 ఫార్మాట్ అంటేనే బ్యాట్స్మెన్ల విధ్వంసానికి మారుపేరుగా ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే అతి తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయాలి అనే మైండ్ సెట్ తో ఆటగాళ్లు అటు బరిలోకి దిగుతూ ఉంటారు.కాబట్టి.. ఇక రావడం రావడమే సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతూ ఉంటారు. బంతి ఎక్కడ వేసినా కూడా ఇక దంచి కొట్టేస్తూ ఉంటారు. దీంతో టి20 ఫార్మాట్లో బౌలర్లు కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తూ ఉంటారు అని చెప్పాలి.అయితే ఇప్పటివరకు టి20 ఫార్మాట్లో స్టార్ బ్యాట్స్ మెన్లుగా పేరు సంపాదించుకున్న వారు కొంతమంది ఉన్నారు అలాంటి వారిలో యూనివర్సిటీ బాస్ గా పిలుచుకునే క్రిస్ గేల్ కూడా ఉంటాడు అని చెప్పాలి.క్రిస్ గేల్ తో పాటు అటు భారత స్టార్ ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ కూడా టి20 ఫార్మాట్లు తోపు బ్యాట్స్మెన్ గా కొనసాగుతూ ఉన్నాడు. మొన్నటి వరకు టీ20 ఫార్మాట్లో క్రిస్ గేల్ తర్వాత అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్గా అటు సూర్య కుమార్ యాదవ్ అరుదైన రికార్డు సృష్టించి ఉన్నాడు అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు సూర్యకుమార్ రికార్డులు మాత్రమే కాదు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును కూడా బద్దలు కొట్టేశాడు ఒక స్టార్ ప్లేయర్. అతను ఎవరో కాదు వెస్టిండీస్ ప్లేయర్ నికోలాస్ పూరన్. అంతర్జాతీయ టి20 క్రికెట్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఐదవ ఆటగాడిగా వెస్టిండీస్ ప్లేయర్ నికోలస్ పూరన్ రికార్డ్ సృష్టించాడు ఇప్పటివరకు పూరన్ టి20 ఫార్మాట్లో 128 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలోనే యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 124, సూర్య కుమార్ యాదవ్, పించ్ 125 సిక్సర్ల రికార్డును బద్దులు కొట్టాడు. అయితే ఈ లిస్టులో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 194 సిక్సర్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు అని చెప్పాలి. మార్టిన్ గప్తిల్ 173, జాస్ బట్లర్ 130, మ్యాక్స్ వెల్ 129 సిక్సర్లతో ఈ లిస్టులో తర్వాత స్థానంలో కొనసాగుతున్నారు.

# కెరీర్‌లో వేసిన తొలి ఓవర్‌లోనే వికెట్..




**మన వార్త** బెంగళూరు వేదికగా బుధవారం (జూన్ 19) సౌతాఫ్రికా మహిళలతో జరిగిన రెండో వన్డేలో భారత్ అమ్మాయిలు 4 పరుగుల తేడాతో విజయం సాధించారు . ఈ విజయంతో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ను మరో గేమ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 325 పరుగులు చేసింది. దీంతో మన జట్టు సులువుగా విజయం సాధిస్తుందని తేలింది. కానీ ఆఫ్రికన్ మహిళల జట్టు తుదికంటా పోరాడారు. చివరికి 321 పరుగులకు ఆలౌటై విజయానికి 5 పరుగులు దూరంలో నిలిచిపోయారు.కాఆ ఈ మ్యాచ్‌లో ఓ ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. అదేమిటంటే.. ఈ మ్యాచ్ లో సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టును భారీ స్కోరు దిశగా నడిపించిన స్మృతి మంధాన.. ఆ తర్వాత బౌలింగ్ లోనూ సత్తా చాటింది. కెరీర్‌లో వేసిన తొలి ఓవర్‌లోనే వికెట్ తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిందీ బ్యూటిఫుల్ క్రికెటర్. నిజానికి టీమ్ ఇండియాకు ఓపెనర్‌గా ఉన్న స్మృతి తన మెరుపు బ్యాటింగ్ తో సెంచరీలు చేయడమే పని. తన బలమైన బ్యాటింగ్‌తో టీమ్‌ఇండియాకు ఎన్నో మ్యాచ్‌లను గెలిపించిన ఘనత స్మృతికి ఉంది. కానీ దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో స్మృతి బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. పైన చెప్పినట్లు కెరీర్‌లో తొలిసారి బౌలింగ్ చేయబోతున్న స్మృతి.. తన తొలి ఓవర్ రెండో బంతికే ఆఫ్రికా బ్యాటర్ సునే లూస్ వికెట్‌ను తీసింది.

# నా కెరియర్‌లో చేసిన పెద్ద తప్పు..?



**మన వార్త** తెలుగులో వెంకటేష్, నాగార్జున లాంటి హీరోలతో.. తమిళంలో కమల్ హాసన్, రజినీకాంత్, విజయ్ కాంత్ లాంటి స్టార్స్ సరసన నటించి మెప్పించింది రేవతి. అంతే కాదు సెకండ్ ఇన్నింగ్స్ లో యంగ్ స్టార్స్ కు తల్లిగా కూడా నటించింది. ప్రస్తుతం క్యారెక్టర్ రోల్స్ చేస్తూ.. తెరపై కనిపిస్తున్న రేవతి చేసిన వ్యాక్యలు వైరల్ అవుతున్నాయి. రేవతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తన సినీ ప్రయాణం గురించి, పెళ్లి గురించి ఓపెన్ గా మాట్లాడింది. రేవతి..ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ద టాప్ హీరోయిన్ .. రేవతి నటించిన సినిమాలు అభిమానులను ఎలా ఆకట్టుకుంటూ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అప్పట్లో ఎంతో మందితో పైన హీరోయిన్స్ ఉన్నా కూడా రేవతి నటించిన సినిమాలు హ్యాజ్ హిట్స్ అందుకున్నాయి ..బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి .. ఆమె కెరీర్ ని మలుపు తిప్పేసాయి .. అప్పట్లో బడా బడా స్టార్ హీరోలు కూడా రేవతితో సినిమాలో నటించాలి అని ఈగర్ గా వెయిట్ చేశారు. ఆమెకు హై రెమ్యూనరేషన్ కూడా ఇచ్చారు . అలాంటి రేవతి కెరియర్ పిక్స్ లో ఉండగానే పెళ్లి చేసేసుకుంది . అదే ఆమె చేసిన తప్పు అంటూ తాజా ఇంటర్వ్యూలో బయటపెట్టింది . 'నేను నా కెరియర్ చూసుకోకుండా పెళ్లి చేసుకోవడం చాలామంది ఫాన్స్ కి కూడా నచ్చలేదు అని ..తనకకొన్ని కొన్ని సార్లు అనిపిస్తూ ఉంటుంది అని.. ఎందుకు సినిమాలో అవకాశాలు వస్తున్న కూడా కెరియర్ అంత బాగా ముందుకు వెళుతున్న కూడా ..త్వర త్వరగా పెళ్లి చేసుకున్నాను అని '..'కానీ ఆ టైంకి అలా జరిగిపోయింది అని.. నా కెరియర్ లో చేసిన బిగ్ తప్పు అదే అని .. సినిమా ఇండస్ట్రీలో టాప్ స్థానంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకొని తప్పు చేశానని .. నాలాగా మరి ఏ హీరోయిన్ చేయద్దు అని చెప్పకు వచ్చింది.

# ఒక హిట్ లేకపోయినా వరుస సినిమాలు..?



**మన వార్త** ఎంతోమంది నటీమణులు సినీ పరిశ్రమలోకి వస్తున్నారు. అలా వచ్చే వారిలో ఎవరు అయితే కెరీర్ ను ప్రారంభించిన మొదటి ఒకటి, రెండు సినిమాలలో మంచి విజయాలను అందుకుంటారో వారికే మంచి సినిమా అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలా అందుకొని వారిలో ఎక్కువ శాతం మంది తక్కువ కాలంలోనే ఇండస్ట్రీలో కనుమరుగైతారు. కానీ కొంతమంది నటీమణులు మాత్రమే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాక వరుస అపజయాలు దక్కిన కూడా వరుసగా క్రేజీ సినిమాలలో అవకాశాలను దక్కించుకుంటూ కెరీర్ ను ముందుకు సాగిస్తుంటారు. ప్రస్తుతం ఇలా కెరీర్ను కొనసాగిస్తున్న వారిలో సాక్షి వైద్య ఒకరు. ఈ బ్యూటీ అక్కినేని అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఏజెంట్ అనే స్పై యాక్షన్ ఎంటర్టైనర్ మూవీతో తెలుగు తెరకు పరిచయం అయింది. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపలేదు. దానితో ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర ఫ్లాప్ అయ్యింది. నటించిన మొదటి సినిమానే ఫ్లాప్ కావడంతో సాక్షికి ఆ తర్వాత సినిమా అవకాశాలు తెలుగులో రావడం కష్టం అని చాలా మంది అనుకున్నారు. కానీ ఆ తర్వాత వరుణ్ తేజ్ హీరోగా ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో రూపొందిన గాండీవ దారి అర్జున సినిమాలో ఈ బ్యూటీకి హీరోయిన్గా అవకాశం దక్కింది. ఈ సినిమా కూడా పర్వాలేదు అనే స్థాయి అంచనాల నడమ విడుదల అయింది. చివరగా చూస్తే ఈ మూవీ కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఇలా నటించిన రెండు మూవీలు కూడా ఫ్లాప్ కావడంతో ఈమెకు తెలుగులో ఇకపై అవకాశాలు రావడం కష్టమే అని జనాలు మళ్ళీ అనుకున్నారు.

# నా కుటుంబం జోలికి వస్తే అస్సలు ఊరుకోను



ప్రస్తుతం వెస్టిండీస్, యుఎస్ వేదికలుగా టి20 వరల్డ్ కప్ టోర్నీ ఎంత ఉత్కంఠ భరితంగా సాగుతూ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ క్రమంలోనే ఈ వరల్డ్ కప్ టోర్నీలో పోరు చూసి ప్రేక్షకులు అందరూ కూడా ఆశ్చర్యంలో మునిగిపోతున్నారు అని చెప్పాలి. ఎందుకంటే ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన టీమ్స్ అద్భుతమైన ప్రదర్శన చేస్తూ ఉంటే భారీ అంచనాలతో వరల్డ్ కప్ లో బరిలోకి దిగిన అగ్రశ్రేణి టీమ్స్ మాత్రం చెత్త ప్రదర్శన చేశాయి కొన్ని టీమ్స్ అయితే కనీసం సూపర్ 8 కి కూడా అర్హత సాధించలేక టోర్నీ నుండి నిష్క్రమించాయి అని చెప్పాలి. అయితే నేటి నుంచి కీలకమైన సూపర్ 8 మ్యాచ్లు జరుగుతూ ఉండడం గమనార్హం. అయితే ఈ వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్తాన్ జట్టు ఎంత భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాబర్ కెప్టెన్సీలో ఈసారి పాకిస్తాన్ తప్పకుండా టైటిల్ విజేత నిలుస్తుందని.. ఆ జట్టు అభిమానులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు కానీ చివరికి చూస్తే ఆ జట్టు వరుస ఓవటములతో సతమతమైన చివరికి సూపర్ 8 లో కూడా అర్హత సాధించలేక లీగ్ దశతోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. పాకిస్తాన్ క్రికెటర్ల పై తీవ్ర స్థాయిల విమర్శలు వస్తుండగా. ఇక ఆ జట్టు ఆటగాళ్ల ప్రవర్తన కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోయింది ఎందుకంటే ఇటీవల పాకిస్తాన్ జట్టులో స్టార్ క్రికెటర్ గా కొనసాగుతున్న హరీష్ రావుఫ్ ఏకంగా ఒక అభిమానిని కొట్టడానికి వెళ్లిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది ఈవిషయంపై పాకిస్తాన్ ఆటగాడు స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఎవరైనా హద్దులు దాటి తన కుటుంబం జోలికి వస్తే ఊరుకోను అంటూ హెచ్చరించాడు. అమెరికాలోని ఒక హోటల్లో జరిగిన గొడవపై స్పందిస్తూ ఈ గొడవను సోషల్ మీడియా చర్చకు తీసుకురావద్దని అనుకున్నాను. కానీ ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఫ్యాన్స్ కొన్నిసార్లు విమర్శిస్తారు. కొన్నిసార్లు ప్రశంసిస్తారు కానీ కుటుంబం ఎవరిదైనా సరే గౌరవించాలి అంటూ హరీష్ రావుఫ్ వ్యాఖ్యానించాడు

# ఆఫ్ఘనిస్తాన్‌తో తొలి మ్యాచ్..




**మన వార్త** టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8 మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సోమవారం వెస్టిండీస్‌లోని బార్బడోస్ చేరుకుంది. జూన్ 20న ఆఫ్ఘనిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఫ్లోరిడాలో వర్షం కారణంగా గ్రూప్ దశలో చివరి మ్యాచ్ రద్దయింది. అంతకుముందు గ్రూప్‌లో అమెరికా, పాకిస్థాన్, ఐర్లాండ్‌లను టీమిండియా ఓడించింది. అమెరికా డ్రాప్ఇన్ పిచ్‌పై భారత్ ఇప్పటి వరకు టీ20 ప్రపంచకప్‌లో 3 మ్యాచ్‌లు ఆడింది. అదే సమయంలో, ఇప్పుడు సూపర్-8 మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోని 6 మైదానాల్లో జరగనున్నాయి. %ఖ్రూా% 2024లో 200 పరుగులు చేయడం సర్వసాధారణం. కానీ, ఇప్పటివరకు వెస్టిండీస్ పిచ్‌లలో 200 పరుగులు కేవలం రెండుసార్లు మాత్రమే నమోదయ్యాయి. ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లు 200 పరుగులు చేశాయి. సూపర్-8లోని 8 జట్లలో కేవలం నాలుగు జట్లు మాత్రమే ఇక్కడ మొత్తం 150కి పైగా పరుగులు సాధించాయి.సూపర్-8 మ్యాచ్‌ల కోసం టీమిండియా ఆటగాళ్లు సన్నాహాలు ప్రారంభించారు. ఈ సమయంలో నెట్స్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ పిచ్ ఎలా ఉందని జస్ప్రీత్ బుమ్రాను అడిగాడు. అదే సమయంలో, ప్రాక్టీస్ పిచ్‌పై బుమ్రా ఆనందంగా కనిపించాడు. పిచ్ పరిస్థితులను పరిశీలిస్తే, భారత్ తన ప్లేయింగ్ 11లో మార్పులు చేయగలదు. ఆఫ్ఘనిస్తాన్ తన 4 మ్యాచ్‌లలో 3 గెలిచి సూపర్-8కి అర్హత సాధించింది. అయితే, మంగళవారం వెస్టిండీస్‌తో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్థానంలో భారత జట్టు కుల్దీప్‌ను ఆడించవచ్చు. వెస్టిండీస్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలిస్తాయి. ఇటువంటి పరిస్థితిలో, చైనామన్ కుల్దీప్ యాదవ్ ప్రాణాంతకం అని నిరూపించవచ్చు. ఇక్కడ గత 3 మ్యాచ్‌ల్లో రవీంద్ర జడేజా రాణించలేకపోయాడు. జడేజా బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోనూ ప్రభావవంతంగా కనిపించలేదు. అందువల్ల రవీంద్ర జడేజాను దూరంగా ఉంచవచ్చు. మరోవైపు మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌లలో ఒకరు మాత్రమే ఆడగలరు.